# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

శుక్రవారం
20.02.2026

డెయిలీ. కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


### ఈ నెల 26 నుంచి
## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు



ఈ నెల 26న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాను న్నాయి. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభమ వుతాయి. ఫిబ్రవరి 23వ తేదీన శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. అదే సమయంలో మంత్రి శ్రీధర్‌బాబు బడ్జెట్ ప్రవేశపెడతారు. ఈ సారి 10 నుంచి 15 రోజుల పాటు సమావేశాలు నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉంది.

# ఉచితాలెందుకు?

## ఉద్యోగకల్పనపై దృష్టిపెట్టండి



- ప్రభుత్వం ఇచ్చే ఉచితాల వెనక ప్రజల కష్టార్జితం
- ఎన్నికల ముందే ఉచిత పథకాల ప్రకటనల సంస్కృతిపై కోర్టు ఆగ్రహం
- రాజకీయ పార్టీలు,మేధావులు తమ సిద్ధాంతాలపై పునరాలోచన చేయాలి
- రాష్ట్రాలు అప్పుల్లో ఉన్నప్పటికీ ఉచిత పథకాలు ఇవ్వడం ఎంతవరకు సబబు
- సుప్రీం కోర్టు హితవు

8లో..

ప్రభుత్వం ఇచ్చే ఉచితాల వెనుక ఉన్నది ప్రజల కష్టార్జితమైన పన్నుల సొమ్ము అని కోర్టు గుర్తు చేసింది. రాష్ట్రాలు అప్పుల్లో ఉన్నప్పటికీ ఉచిత పథకాలు ఇవ్వడం ఎంతవరకు సమంజస మని ప్రశ్నించింది. రాష్ట్రాలు వసూలు చేసే ఆదాయంలో కనీసం 25 శాతాన్ని రాష్ట్ర అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఎందుకు ఉపయోగించకూడదని ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది.

దేశంలో రాజకీయ పార్టీలు అందిస్తున్న ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రస్థాయిలో స్పందించింది. తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించిన కేసు విచారణ సంద ర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాం శమయ్యాయి. ఉచిత పథకాల వల్ల దేశ ఆర్థికా భివృద్ధి కుంటుపడుతుందని కోర్టు హెచ్చరిం చింది. తమిళనాడులో ఉచిత విద్యుత్ సరఫరా, ఆర్థిక స్థితిగతులపై విచారణ చేపట్టిన కోర్టు, విద్యుత్ పంపిణీ సంస్థకు నిధులు ఎక్కడి నుం డి వస్తున్నాయో వివరించాలని ప్రభుత్వానికి ఆదే శాలు జారీ చేసింది. దీనిపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది.

# వస్తున్నా...

9లో..

## మే మొదటివారంలో కొత్త పార్టీ ప్రకటన



- కొత్త పార్టీపై కవిత కీలక ప్రకటన
- పార్టీ పేరులో 'తెలంగాణ' పదం ఉంటుంది
- ఎన్నికల్లో ఎక్కడినుంచైనా పోటీ
- మొదటి ఛాయిస్ సిద్దిపేట ..
- రెండో ఛాయిస్ బోధన్
- భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ఉండదు
- ప్రధాన ప్రతిపక్షంగా తామే అవుతాం
- వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తామే వస్తాం.. ప్రజాసమస్యలపై పోరాటం చేస్తాం
- ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తాం
- 'నా లైన్‌లో నేను వెళ్తున్నా.. నా ప్రయత్నం నాది'
- తెలంగాణ వాదమే తమ పార్టీ మొదటి లైన్
- కొత్త తరానికి తాను పెట్టబోయే పార్టీలో అవకాశాలు

# రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

అక్రమ కేసులు పెడుతున్న పోలీసు అధికారులను వదిలి పెట్టబోం : హరీష్‌రావు

ప్రజలిచ్చిన తీర్పును గౌరవించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతుందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు.



9లో..

## గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ జ్యూరీ కమిటీలో కీలక మార్పు

**తమ్మారెడ్డి భరద్వాజాకు బాధ్యతలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సినిమా రంగానికి ఇచ్చే అత్యున్నత పురస్కారాలైన గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రక్రియను వేగవంతం చేసింది. ఈ క్రమంలో జ్యూరీ కమిటీలో కీలకమైన మా ర్పు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. గద్దర్ ఫిల్మ్ అవా ర్డ్స్‌లో భాగంగా ఇచ్చే 'స్పెషల్ అవార్డ్స్' విభాగం జ్యూరీ చైర్మన్‌గా ప్రముఖ నిర్మాత, విశ్లేష కుడు తమ్మారెడ్డి భరద్వాజాను రేవంత్‌రె డ్డి ప్రభుత్వం నియమించింది. ఇప్పటి వరకు ఈ బాధ్యతల్లో ఉన్న లెజెండరీ దర్శకుడు కె. రాఘవేం ద్రరావు స్థానంలో ఇప్పుడు తమ్మా రెడ్డి భరద్వాజ బాధ్యతలు స్వీకరిం చనున్నారు. చలనచిత్ర పరిశ్రమలో తమ్మారెడ్డికి ఉన్న సుదీర్ఘ అనుభ



వం, సామాజిక అంశాలపై ఆయ నకున్న అవగాహనను పరిగణన లోకి తీసుకుని ప్రభుత్వం ఈ నిర్ణ యం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## ఏఐ మనల్ని శాసించొద్దు
# మనమే ఏఐని శాసించాలి

- ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలి
- మానవ అభివృద్ధిలో ఏఐది కీలక భూమిక
- కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి

ప్రధాని నరేంద్ర మోదీ

9లో..

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచన లకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునః సమీక్షించేలా ఉండా లని చెప్పారు. దేశ రాజ ధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు'లో గురువారం ప్రధాని ప్రసంగించారు.



# కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

## ఐదుగురు మావోయిస్టులు మృతి



ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దు ల్లోని కర్రెగుట్టల్లో గురువారం ఉద యం నుంచి భద్రతాబలగాలకు, మావోయిస్టులకు మధ్య భారీ ఎన్ కౌంటర్ జరిగింది.

9లో..

# రమణీయం.. ఉమామహేశ్వర రథోత్సవం

**రథాన్ని లాగేందుకు పోటీపడిన భక్తులు**

**శివనామ స్మరణతో మారుమోగిన అంగడికిష్టాపూర్**

**మర్కుక్ : వాస్తవం :**

మర్కుక్ మండల పరిధిలోని అంగడి కిష్టాపూర్ గ్రామంలో వెలసిన ప్రాచీన శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఐదు రోజులపాటు నిర్వహించిన బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మికోత్సాహంతో ఘనంగా ముగిశాయి. ఆలయ ధర్మకర్త గుండంబట్ల వెంకట నరసింహ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు భక్తుల హృదయాలను పరవశింపజేశాయి. చివరి రోజు గురువారం నిర్వహించిన ఉమామహేశ్వర రథోత్సవం గ్రామాన్ని భక్తిరసంలో ముంచెత్తింది. తెల్లవారుజామునే ఆలయంలో పార్వతీ పరమేశ్వరులకు విశేష అభిషేకాలు, రుద్రహోమం, వ్రతాలు, అర్చనలు నిర్వహించారు. వేదపండితుల ఘనమైన మంత్రోచ్చారణలు, మేళతాళాల నినాదాల మధ్య గర్భగుడి నుంచి ఆదిదంపతుల ఉత్సవ విగ్రహాలను రథంపై ప్రతిష్ఠించి గ్రామ వీధుల గుండా కళ్యాణ మండపం వరకు శోభాయాత్రగా తీసుకెళ్లారు. "ఓం నమః శివాయ", "హరహర మహాదేవ" నినాదాలతో ఆలయ ప్రాంగణం, గ్రామ పుర వీధులు మారుమోగాయి. భక్తుల జయ జయధ్వానాల మధ్య రథం ముందుకు సాగుతుండగా, ఆదిదంపతుల రథాన్ని



లాగేందుకు భక్తులు పోటీపడటం విశేషంగా కనిపించింది. రథం ఒక్క అడుగు కదలగానే భక్తుల ఆనందోత్సాహాలకు అవధులు లేకుండా పోయాయి. రథోత్సవం సందర్భంగా గ్రామమంతా పండుగవాతావరణం నెలకొంది. మహిళలు మంగళహారతులు కోలాటాలతో స్వామివారిని ఆహ్వానించగా, యువకులు శ్రీరామ జయ రామ జయ రామ శివ నామ జయ నామ సంకీర్తన పాటలతో నిమగ్నమయ్యారు. చక్రతీర్థం కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. "శివుని దర్శనం, రథస్పర్శ పుణ్యఫలాన్ని ఇస్తాయి" అన్న నమ్మకంతో దూరదూరాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండల్ రెడ్డి, ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్, ఉపసర్పంచ్ సుదర్శన్ గౌడ్, ఎంపీటీసీ గోలి నరేందర్, మాజీ సర్పంచ్ రాములు గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు దుద్దెడ నరసింహులు, మహేందర్ రెడ్డి, లక్ష్మయ్య, కిష్టయ్య, సహాయకులు వీరేశం, గ్రామ పెద్దలు వెంకట్ రెడ్డి, యాదవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రుక్మారెడ్డి, ఆంజనేయులు, చారి, శ్రీధర్ రెడ్డి, రాము గౌడ్, యువజన సంఘాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఆధ్యాత్మిక శోభతో, భక్తి పారవశ్యంతో సాగిన ఈ ఉమామహేశ్వర రథోత్సవం గ్రామ ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచింది.

# విశిష్ట సాహితీ ప్రతిభా పురస్కారానికి ఎంపిక

**నేడే పురస్కారం ప్రదానం**



**వాస్తవం: చందుర్తి**

కవి, రచయిత, అనువాదకుడు చందుర్తి మండలం నర్సిం గాపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ సైనికుడు డాక్టర్ పెరుక రాజుకి సాహిత్యంలో చేస్తున్న విశిష్ట కృషికిగాను ప్రతిష్ఠాత్మకమైన విశిష్ట సాహితీ ప్రతిభా పురస్కారం 2026కి ఎంపికయ్యాడు. సామాజిక చైతన్యంతో కూడిన శక్తివంతమైన కలంతో ఆయన చేస్తున్న అసాధారణ సాహిత్య ప్రతిభకు గుర్తిం పుగా శుక్రవారం జరిగే తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ, జాతీయ తెలుగు సారస్వత పరిషత్, ఆదిలీల ఫౌండేషన్ న్యూఢిల్లీ, తెలుగు భాషా చైతన్య సమితి సంయుక్త ఆధ్వ ర్యంలో రవీంద్రభారతి, హైదరాబాద్‌లో జరిగే మాతృ భాష దినోత్సవ ప్రత్యేక కార్యక్రమంలో పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు పి బడే సాబ్,చంద్ర హాస్ గురువారం ప్రకటనలో తెలిపారు.

## శ్రీ పెద్దమ్మ-పెద్దిరాజుల

# కళ్యాణానికి సిద్ధం



**వాస్తవం: వేములవాడ**

వేములవాడ మండలం నూకలమర్రి గ్రామంలో ఈనెల 22న నిర్వహించే శ్రీ పెద్దమ్మ –పెద్దిరాజుల కల్యాణం కార్యక్రమానికి సిద్ధం చేశారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ని గురువారం కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నూకలమర్రి గ్రామ ముదిరాజ్ సంఘ అధ్యక్షులు లిక్కిడి జితేందర్, పెద్ద మనిషి పిట్టల మోహన్, పెండ్యాల తిరుపతి, పిట్టల వెంకటేష్ కుమార్, పిట్టల మహేష్, పిట్టల తిరుపతి , పిట్టల మల్లేశం,పిట్టల చిన్న వెంకటేశం, గొడుగు శేఖర్, మాజీ సర్పంచ్ వకులాభారం శ్రీనివాస్ బొడ్డు రాములు, సోమినేని బాలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి దివ్యాంగుల పరుగుపందెంలో ప్రథమ స్థానం

**కేజీబీవీ విద్యార్థిని సింధూర ప్రతిభకు అభినందనలు**

**మార్కుక్ : వాస్తవం :**

మార్కుక్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) 9వ తరగతి విద్యార్థిని ఏమోజీ కమ్మరి సింధూర రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటింది. గురువారం పాఠశాల ఎస్ఓ భాగ్యలక్ష్మి ప్రకటనలో తెలుపుతూ ఫిబ్రవరి 17న హైదరాబాద్ దోమలగూడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి దివ్యాంగుల పరుగుపందెంలో సింధూర ప్రథమ స్థానం సాధించింది. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థినిగా ఉన్నప్పటికీ పట్టుదలతో కృషి చేసి విజయం సాధించడం గర్వకారణమని ఎస్ఓ భాగ్యలక్ష్మి ఉపాధ్యాయులు తెలిపారు.




ఈ సందర్భంగా మండల విద్యాధికారి వెంకట రాములు విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. కేజీబీవీ ప్రత్యేక అధికారిణి మరియు ఉపాధ్యాయ బృందం సింధూరను అభినందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలన్నారు.

# ఎమ్మెల్యే, మేయర్‌లకు అభినందనలు



**వాస్తవం: రామగుండం రూరల్ :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ పి సి సి లీగల్ సెల్ కన్వీనర్ హైకోర్టు న్యాయవాది మేడారం సాయి చందు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్, మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్యను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా అత్యధిక స్థానాలను గెలిపించుకున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

**మర్కుక్ : వాస్తవం :**



మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ బహుజనుల కోసం పనిచేసిన గొప్ప రాజు అని కొనియాడారు. గ్రామంలోని ఉమామహేశ్వర ఆలయ పునర్నిర్మాణానికి గ్రామస్తులు భక్తులు ఉదారంగా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పురాతన వైభవం కలిగిన ఈ శివాలయాన్ని మరింత భకి_రసమయం చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమానికి చేపడుతున్నామని ప్రతి శివ భక్తుడు స్వచ్ఛందంగా విరాళాలు ఇవ్వాలని "శివసేవే శ్రేష్ఠ సేవ" అన్న భావంతో శివభక్తులు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఆలయ అభివృద్ధి గ్రామ ఆధ్యాత్మిక పురోగతికి దోహదపడుతుందని ఆలయ ధర్మకర్త గుండంబట్ల వెంకట నరసింహ శర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్, గ్రామ ఉపసర్పంచ్ సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపిటిసి నరేందర్, మాజీ సర్పంచ్ రాములు గౌడ్, ఆలయ కమిటీ సభ్యుడు దుద్దెడ నరసింహులు గౌడ్, మహేందర్ రెడ్డి, లక్ష్మయ్య, రాములు, గ్రామస్తులు వెంకట్ రెడ్డి, యాదవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రుక్మారెడ్డి, ఆంజనేయులు, చారి, గ్రామ పెద్దలు గ్రామ ఉమామహేశ్వర భక్తులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

**వాస్తవం-ముప్కాల్**



ముప్కాల్ మండల కేంద్రంలో గురువారం రోజు ఉదయం ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బీజేపీ, భజరంగ్ దళ్, యువజన సంఘం నాయకులు వేర్వేరుగా జయంతి వేడుకలను చేపట్టారు. వేంపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామాల్లో సైతం జయంతి కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకుడు సంతోష్ కుమార్, బీజేపీ మండల అధ్యక్షులు గడ్డం సంతోష్, ముస్కు నర్సయ్య, గోపీనాథ్, వేంపల్లి సర్పంచ్ ఏట్టెం మహేష్ యాదవ్, మాజీ ఎంపీపీ జక్క రాజేశ్వర్, భజరంగ్ దళ్, యువజన సంఘం నాయకులు సాయిరెడ్డి, దినేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

**వాస్తవం: చందుర్తి**




చందుర్తి మండల కేంద్రంతో పాటు కిష్టంపేట, మల్యాల, ఎన్గల్, గుడిపేట ఆర్య క్షత్రియ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ విగ్రహ వ్యవస్థాపకులు, కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సనుగుల గ్రామంలో శివాజీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ... హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషిచేసిన, పోరాడిన యోధుడు శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. హైందవ సామ్రాజ్య స్థాపన ధ్యేయంగా మొగలాయిలను ఎదిరించిన ధీరుడు ధర్మరక్షణ తన ప్రాణంగా భావించిన వీరుడు అఖండ భారత దేశంలో ఛత్రపతి శివాజీ హిందూ ధర్మ పరిరక్షణకు చేసిన సేవలు ఎనలేనివని, జయంతి సందర్భంగా ప్రతి గ్రామంలో పండగ వాతావరణం నెలకొందని జై శివాజీ..జై భవాని , చత్ర పతి శివాజీ మహారాజ్‌కి జై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్త సత్తయ్య, పొంచెట్టి రాకేష్, మొకిలే విజేందర్ ,మట్కం మల్లేశం, మార్త రాజు, మోత్కుపల్లి రాజశేఖర్, లింగం పల్లి మదన్, లింగాల మల్లయ్య, పోత రాజు రవి, ఫోన్ చెట్టి మల్లేశం, మగ్రి మల్లేశం, పులి నారాయణ, గుగ్గిళ్ళ సాగర్, వెంగళ వెంకటేష్, మేడిశెట్టి శ్రీహరి, లోలపు అభిలాష్, సందీప్, పాల్గొన్నారు.






## టీఎంసీ కుటుంబానికి

# పరిహారం చెక్కు అందజేత



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కింద టౌన్ మిషన్ కో ఆర్డినేటర్(టీఎంసీ) చంటి రాజమణి మరణించగా, బాధిత కుటుంబానికి స్త్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ నుంచి మంజూరైన పరిహారం చెక్కును రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం అందజేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కింద టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ చంటి రాజమణి సిరిసిల్ల మున్సిపల్ లో పని చేశారు. అక్టోబర్ 2024లో మరణించారు. దీంతో స్త్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ నుంచి రూ. 1,50,000 విలువైన పరిహారం చెక్కు మంజూరు కాగా, రాజమణి కుటుంబ సభ్యులకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఏఓ మీర్జా ఫసహత్ అలీ బేగ్, స్త్రీ నిధి రీజినల్ మేనేజర్ భూ కైలాస్, తదితరులు ఉన్నారు.

## బాల్క సుమన్ అరెస్టు ..

# జైపూర్‌లో ఉద్రిక్తత

**లాఠీ ఛార్జ్‌లో బీఆర్ఎస్ నాయకుడు సుదర్శన్‌కు గాయాలు**



**జైపూర్ : వాస్తవం**

మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టు నేపథ్యంలో చోటుచేసుకున్న ఉద్రిక్త పరిస్థితుల్లో పోలీసుల లాఠీ ఛార్జ్ జరపగా జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన సోషల్ మీడియా వారియర్, బీఆర్ఎస్ నాయకుడు జలం పెల్లి సుదర్శన్‌కు గాయాలు అయినట్టు తెలిపారు. ఈ లాఠీ ఛార్జ్‌లో సుదర్శన్ తలకు చేతికి గాయాలు కాగా వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలపై పోలీసుల దాడి అన్యాయమని విమర్శించారు. మరోవైపు, పరిస్థితి అదుపు తప్పడంతోనే లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చిందని పోలీసులు వెల్లడించారు.



# వృద్ధాశ్రమంలోకి అనాథ వృద్ధుడు




**వాస్తవం: సిరిసిల్ల:** వృద్ధాశ్రమంలో అనాథ వృద్ధులను చేర్పిస్తున్నారు. సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి ప్రభుత్వ వయోవృద్ధుల ఆశ్రమంలో సిరిసిల్ల పౌరసంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యం కార్ శ్రీనివాస్ గురువారం అనాథ వృద్ధుడు వెంగళ జనార్ధన్ (77) అనే అనాథ వృద్ధుని దీనస్థితిని తెలుసుకొని అనాథగా మిగిలిన ఇతనిని సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి దృష్టికి రాగా, వెంటనే ఇతనిని మండేపల్లి అనాథ వృద్ధుల ఆశ్రమంలో సఖి వాహనం ద్వారా తరలించారు. ఇలాంటి వృద్ధుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నది. జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజంని అడిగిన వెంటనే వాహనాన్ని సమకూర్చి ఆశ్రమానికి తరలించారు. ఇలాంటి వృద్ధులను చేరదీయడంలో సహకరిస్తూ ఉన్నారు. సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి దృష్టికి ఇదివరకు అనాథ ఆశ్రమంలో చేర్పుతున్నారు. పేదలకు వృద్ధులకు ఈ ఆశ్రమం వలన తాము తమ బ్రతుకును బ్రతుకుతున్నారు. లేనిచో వీరు తనువు రోడ్లపైన చాలించేవారు. ఈ ఆశ్రమాలే వీరిని ఆదుకుంటున్నాయని, ఈ పథకాన్ని మేము ఆదరించి అభినందిస్తున్నారని పౌర సంక్షేమ సమితి అధ్యక్షులు బియ్యం కార్ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సంక్షేమ సమితి ఉపాధ్యక్షులు చికోటి అనిల్ కుమార్, కార్యదర్శి సత్యనారాయణ, సహకార దర్శి కుసుమ గణేష్, కోశాధికారి చిప్ప దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

**సర్పంచ్ ఇనుగాల లింగయ్య**



**వాస్తవం:కాటారం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలోని 4వ వార్డులో ఇటీవల గుండెపోటుతో కనకం సారయ్య (45) మరణించిన విషయం విధితమే. ఈ రోజు సర్పంచ్ ఇనుగాల లింగయ్య, ఉపసర్పంచ్ జాగిరి శ్రీనివాస్ గౌడ్‌లు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, వారికి 25 కి. గ్రా బియ్యం బస్తాను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇంటి యజమాని ఆకాల మరణం తో వారి కుటుంబం దయనీయ పరిస్థితిలో ఉందని, ప్రభుత్వం ద్వారా మృతుని కుటుంబానికి సహాయం చేయడానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అయిలి రజిత, సాగే మహేష్, పసుల సురేందర్, గ్రామశాఖ అధ్యక్షులు జాగిరి రాజబాబు గౌడ్, కాంగ్రెస్ యువనాయకులు బొల్లి భాస్కర్, బొల్లి సదయ్య, హమాలి సంఘం అధ్యక్షులు బొల్లి బాల మల్లేష్, సీనియర్ నాయకులు అయిలి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కారోబార్ ఇనుగాల కొండయ్య పాల్గొన్నారు.

# అక్రమ కేసులతో భయపెట్టలేరు

**- ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యనిర్వాహణ అధ్యక్షుడు దేవి రవీందర్**

**- ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుందని స్పష్టం**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి :**



అక్రమ కేసులతో బెదిరించినా వెనక్కి తగ్గేది లేదని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యనిర్వాహణ అధ్యక్షుడు దేవి రవీందర్ స్పష్టం చేశారు. గజ్వేల్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముంపు గ్రామాల్లో ప్రచారం చేస్తే కాంగ్రెస్ నాయకుల బండారం బయట పడుతుందని, ప్రజలు తమకు వ్యతిరేకంగా ఓటేస్తారనే భయంతోనే ఆయన ప్రచారాన్ని అడ్డుకునేందుకు దాడులకు దిగారని ఆరోపించారు. ముందస్తు అనుమతి తీసుకొని ప్రచారం నిర్వహించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులపై దాడులు చేసి, ఉల్టా కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో అక్రమ కేసులు ఎదుర్కొన్నామని, రాష్ట్ర సాధన కోసం ముందుండి పోరాడిన తమను కేసులతో భయపెట్టడం సాధ్యం కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా ఎన్నికల హామీల అమలు పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయ ప్రత్యర్థులపై కేసుల రాజకీయానికి పాల్పడుతోందని ఆరోపించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా పదేళ్లు ఉన్న సమయంలో గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులపై ఎన్ని కేసులు నమోదయ్యాయో, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో బీఆర్ఎస్ నాయకులపై ఎన్ని కేసులు పెట్టించారో చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. తనపై అవిశ్వాస తీర్మానం పెట్టి సాధించినదేమిటో ప్రజలకు చెప్పాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కిరణ్ కుమార్, చారి, బచ్చలి మైపాల్, నర్సింహారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నగేష్, శివకుమార్, భాస్కర్, రామ్‌రెడ్డి,పెంటారెడ్డి,రాజు పాల్గొన్నారు.

**ఈ నెల 20వ తేదీ నుండి**

**5వ బ్యాచ్ శిక్షణ కొరకు**

# దరఖాస్తుల స్వీకరణ

**టాస్క్ రీజనల్ సెంటర్ మేనేజర్ సాయికుమార్**

**వాస్తవం : జైపూర్**

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ నుండి 5వ బ్యాచ్ శిక్షణ కొరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని టాస్క్ రీజనల్ సెంటర్ మేనేజర్ సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 30 రోజుల పాటు ఉపాధి నైపుణ్యాల మెరుగుదల, పరిశ్రమల సంబంధిత నైపుణ్యత, ఉపాధి అవకాశాల కల్పన అంశాలపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణలో సి, సిం, హెచ్ టి ఎం ఎల్. జావా స్క్రిప్ట్ తో సి ఎస్ ఎస్, జావా, పైతాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్, ఇంటర్వ్యూ స్కిల్స్, బూట్ స్ట్రాప్, వెబ్ డెవలప్మెంట్ అంశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు 18– 33 సంవత్సరాల మధ్య వయసు కలిగి, ఏదేని డిగ్రీ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. ఈ నెల 23వ తేదీ నుండి తరగతులు ప్రారంభించడం జరుగుతుందని, ఇతర వివరాలకు 7989 733351 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

# కొండపాక నుండి కోటి తలంబ్రాల దీక్ష ప్రారంభం

**- అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలువనున్న గ్రామం**

**- భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి :**



భద్రాచల సీతారాముల కళ్యాణంలో గోటితో ఒలిచిన తలంబ్రాలే వాడుతారు. ఈ తలంబ్రాలు దీక్ష కార్యక్రమం సిద్దిపేట జిల్లా కొండపాక గ్రామం మార్కండేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభం అవుతుందని ఈ కార్యక్రమంలో కలశాలతో వందలాది భక్తులు పాల్గొంటారని 4వ సారి కళ్యాణానికి అందించే భాగ్యం కలిగిందని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. ఈ సందర్భంగా గురువారం నాడు మార్కండేయ దేవాలయంలో సమావేశం కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇతర గ్రామాల భక్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చున్నారు. 3 రోజుల్లో కొండపాక గ్రామం నుండి కోటి తలంబ్రాల దీక్ష ప్రారంభమై భారీ ఎత్తున ప్రారంభమౌతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రామ భక్తులకు ఈ అవకాశం కలగజెస్తానన్నా రు. ఈ గోటి తలంబ్రాల కార్యక్రమంలో స్త్రీ, పురుష లింగ బేధం లేకుండా అందరు పాల్గొనాలన్నారు. మనము లేకున్నా మనం ఒలిచే తలంబ్రాలు కళ్యాణం లో ఉంటే బహు పుణ్యం అన్నారు. గోటి తలంబ్రాల్లో పాల్గొనడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని ఇంతటి అదృష్టాన్ని మాకు కల్గజేస్తున్న రామకోటి రామరాజుకు రామభక్తి అమోఘం అని మార్కండేయ దేవాలయం భక్త బృందం ఘనంగా సన్మానించింది.



# కెనాల్‌లో పడిన జింకను రక్షించిన అటవీ అధికారులు





వాస్తవం : దౌల్తాబాద్

తాగునీటి కోసం వచ్చి ప్రమాదవశాత్తు కెనాల్‌లో పడిన ఓ జింకను అటవీ అధికారులు, స్థానిక రైతుల సహకారంతో సురక్షితంగా బయటకు తీసిన సంఘటన దౌల్తాబాద్ మండలంలో గురువారం చోటుచేసుకుంది.మండలంలోని శంభునిగుట్ట వెనుక భాగంలో రామంపేటకు వెళ్లే కాలువ వద్ద జింక జారి నీటిలో పడిపోవడంతో బయటకు రావడానికి తీవ్రంగా ప్రయత్నిస్తూ అలమటించింది. ఈ దృశ్యాన్ని గమనించిన సమీప రైతు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాడు.సమాచారం అందుకున్న అటవీ శాఖ సిబ్బంది హైమద్, జాంగిర్ సంఘటన స్థలానికి చేరుకుని తాళ్లు, రైట్లు ఉపయోగించి స్థానిక రైతుల సహాయంతో జింకను సురక్షితంగా బయటకు తీశారు. అనంతరం పరిశీలించగా జింకకు ఎలాంటి గాయాలు లేకపోవడంతో సమీప అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు.సమయోచితంగా స్పందించిన రైతులు, అటవీ అధికారుల చర్యలతో ఓ అమాయక ప్రాణం కాపాడబడిందని గ్రామస్థులు అభినందించారు. అటవీ ప్రాంతాల సమీపంలోని నీటి వనరుల వద్ద జంతువులు ప్రమాదానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు సూచించారు.

# యువత శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి



వాస్తవం : దౌల్తాబాద్

ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం, ఆయన చూపిన ధర్మబద్ధమైన పరిపాలన, ధైర్యసాహసాలు,దేశభక్తి భావాలు నేటి యువతకు ఆదర్శమని హిందూ సంఘాల నాయకులు అన్నారు. శివాజీ జయంతి సందర్భంగా దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, చిన్న వయసులోనే స్వరాజ్య స్థాపన లక్ష్యంగా పోరాటం చేసిన శివాజీ మహారాజ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.శివాజీ ప్రజల సంక్షేమాన్ని ముఖ్యంగా భావించి,న్యాయం, సమానత్వం,సద్గుణాలపై ఆధారిత పరిపాలన వ్యవస్థను ఏర్పాటు చేశారని వివరించారు.యువత శివాజీ మహారాజ్ జీవిత చరిత్రను అధ్యయనం చేసి,ఆయన ధైర్యం, నాయకత్వ లక్షణాలు,క్రమశిక్షణను తమ జీవితాల్లో అమలు చేయాలని వక్తలు సూచించారు.దేశభక్తి,సామాజిక బాధ్యత,ప్రజాసేవ భావాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.శివాజీ మహారాజ్ చూపిన ధర్మ, ధైర్య, దేశభక్తి మార్గంలో నడుస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# శివాజీ చూపిన మార్గంలో నడవాలి



వాస్తవం : దౌల్తాబాద్

ఛత్రపతి శివాజీ మహారాజ్ చూపిన ధర్మ, ధైర్య, దేశభక్తి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని శివాజీ యూత్ నాయకులు పిలుపునిచ్చారు. శివాజీ జయంతి సందర్భంగా దౌల్తాబాద్ మండలంలోని దీపాయం పల్లి గ్రామంలో శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం, ప్రజల పట్ల చూపిన ప్రేమ దేశానికే ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన స్థాపించిన స్వరాజ్యం ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకున్నదని, యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యువత, గ్రామస్తులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### యువతకు ఆదర్శం
# చత్రపతి శివాజీ మహారాజ్ జీవితం



వాస్తవం : మాడుగుల

చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఇర్విన్ గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.దామర్ల అశోక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని ధైర్యసాహసాలతో ముందుకు వెళ్లాలని మీమీ పనులలో విజయం సాధిస్తారని అన్నారు.చత్రపతి శివాజీ చిన్నప్పటి నుంచి అతని యొక్క ధైర్య సాహసాలు అతని పోరాట పటిమ గుర్తు చేశారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి మాదాసు వెంకటయ్య గౌడ్, ఇర్విన్ 4వ వార్డు సభ్యులు దామర్ల మౌనిక అశోక్, టిఆర్ఎస్ నాయకులు బద్ది నరసింహ డాక్టర్ పెంటముల శ్రీశైలం, అంతి రెడ్డి శివరాం రెడ్డి.మాదాసు నరేష్,పెంటమల్ల నరసింహ,మీసేవ శివ, శివచారి,కదారి రాజు, రాజమణి వెంకటయ్య, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

### ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్
# జయంతి వేడుకలు



వాస్తవం : ఉప్పల్

రామంతపూర్‌లో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ,ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు,ప్రజాహిత పరిపాలనతో భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు.ఆయన ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, బేతి సుభాష్ రెడ్డి,కార్యక్రమంలో భాగంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానికులు,యువత పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపన అధ్యక్షులు తిందేరు హనుమంతరావు,అసోసియేషన్ సభ్యులు,ప్రజాప్రతినిధులు,కాలనీ వాసులుపాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

శంకరపట్నం : వాస్తవం

శంకరపట్నం మండలంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ దళ్ ఆధ్వర్యంలో హిందూ స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిన మహావీరుడు చత్రపతి శివాజి మాహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని తాడికల్ పెద్దమ్మ నుండి కేశవపట్నం బస్టాండ్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి,శివాజికి అనుకూలంగా నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ఛత్రపతి శివాజీ మహారాజ్ చిన్న వయస్సులోనే అపార ధైర్యసాహసాలతో మొఘల్ సామ్రాజ్యానికి సవాలు విసిరి హిందూ స్వరాజ్యాన్ని స్థాపించిన మహానుభావుడని పేర్కొన్నారు. ధర్మ పరిరక్షణ కోసం, సనాతన సంస్కృతి రక్షణ కోసం ఆయన చేసిన పోరాటం భారత చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచిపోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఎనుగుల అనిల్,జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి,ఉప సర్పంచ్ జంగ



జైపాల్,దొంగల రాములు,రాసమల్ల శ్రీనివాస్,రాజిరెడ్డి, బిజిలి సారయ్య,చుక్కల శ్రీకాంత్,గౌరవేణి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## లండన్‌లో అంబేద్కర్ ఇంటిని

# సందర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే

**ప్రపంచానికే ఆదర్శం అంబేద్కర్**

**అన్ని వర్గాలకు గొప్పవరం భారత రాజ్యాంగం**

**అంబేద్కర్ ఇంటి సందర్శన నా అదృష్టం**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**





**వాస్తవం : మంథని**

దేశంలోని బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం గొప్పగా ఆలోచన చేసి రాజ్యాంగం అందించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రపంచానికే ఆదర్శమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.గురువారం లండన్‌లోని ప్రపంచ మేధావి అంబేద్కర్ ఇంటిని ఆయన సందర్శించారు.ముందుగా ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు.76ఏండ్ల క్రితం అన్ని వర్గాల కోసం అందించిన భారత రాజ్యాంగం మనకు వరంలాంటిందన్నారు.ఆనాడే భవిష్యత్ తరాల కోసం గొప్పగా ఆలోచన చేసిన గొప్ప మహనీయుడని ఆయన కొనియాడారు. ఎన్ని జన్మలెత్తినా అంబేద్కర్ రుణం తీర్చుకోలేమని ఆయన అన్నారు.అంబేద్కర్ ఇంటిని సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. నేటి యువత అంబేద్కర్ ఆలోచన విధానాలతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## సర్కారుపై సమరానికి 24న చలో సెక్రటేరియట్

# ఆర్టీసీ జేఏసీ నాయకుల పిలుపు



**వాస్తవం : హుస్నాబాద్**

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సర్కారుపై సమరం పేరిట చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆర్టీసీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం తెల్లవారుజామున చలో సెక్రటేరియట్ పోస్టర్‌ను జేఏసీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ జేఏసీ నాయకులు మాట్లాడారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఆర్టీసీ కార్మికులందరూ పాల్గొని మన ఆత్మగౌరవం కోసం, కార్మికుల సమస్యల కోసం చలో సెక్రటేరియట్ కార్మికుల సమస్యలపై ఈనెల 24న సచివాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగస్తులు పాల్గొని మన హక్కులు, మనకు రావాల్సిన బకాయిలు, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని,ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎలక్ట్రికల్ బస్సులు ప్రభుత్వం కొనుగోలు చేసి ఆర్టీసీకి ఇవ్వాలని, రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని, మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. అన్ని కేటగిరీలలో పనిచేస్తున్న ఉద్యోగులకు పని భారం తగ్గించాలని,ప్రభుత్వం మహాలక్ష్మి పథకం అమలుకు ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని,ట్రేడ్ యూనియన్లకు పునరుద్ధరించాలి వంటి డిమాండ్ల సాధనకై తరలిరావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నా యకులు విఆర్ఎమ్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,కే.ఎస్,చారి సురేష్ ,భాస్కర్,శైలజ,రాజేశ్వరి,సునీత,శ్రీశైలం మరియు కార్మికులు పాల్గొన్నారు.

# సిఎం కప్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక



**వాస్తవం : చందుర్తి**

సిరిసిల్లలోని గీత నగర్ హై స్కూల్‌లో ఈ నెల 17న నిర్వహించిన రాజన్న సిరిసిల్ల జిల్లాస్థాయి సిఎం కప్ హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొన్న చందర్తి మండలం నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఓ జ్యోష్ణ, కె శరణ్య, ఈ హేమ 9వ తరగతి విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి జితేందర్ ,వ్యాయమవిద్యా ఉపాధ్యాయులు జె అశోక్ తెలిపారు.ఈ పోటీలు ఈనెల 20 నుండి 23 వరకు హైదరాబాద్ లాల్ బహుదూర్ స్టేడియంలో జరుగనున్నాయి. విద్యార్థుల ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం,అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ లావణ్య, సర్పంచ్ మరాఠి మల్లిక్,ఉప సర్పంచ్ --పూడూరి జీవనరెడ్డి,వార్డు సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.గ్రామ యువకులు,క్రీడమీమణులు అభినందించారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాల రికార్డుల పరిశీలన

**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం మల్యాల గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను గురువారం అంతర్గత మార్కుల పరిశీలన బృందం సందర్శించి మూల్యాంకనమునకు సంబంధించిన రికార్డులు, విద్యార్థుల నోటుబుక్స్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా పరిశీలన బృందం ప్రధానోపాధ్యాయులుబాలసంకుల జితేందర్ రావు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాబోవు పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించుటకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శరత్ చంద్ర, లచ్చిరెడ్డి, తనిఖీ బృందం సభ్యులు మెట్ట మహేష్, ఈగ శ్రీనివాస్, సంబంధిత సబ్జెక్టుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**చత్రపతి శివాజీ విగ్రహం ప్రతిష్టాపన**



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

హిందూ రాజ్యస్థాపన కోసం పోరాడిన యోధుడు,ఓటమి ఎరుగని ధీరుడు,దైవభక్తికి, మహిళల పట్ల అకుంఠితమైన భావం కలిగిన మరాఠా సామ్రాజ్య స్థాపకుడు,భరత మాత ముద్దు బిడ్డ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు.చత్రపతి శివాజీ విగ్రహం ప్రతిష్టాపించారు. ఈ కార్యక్రమంలోభారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, రాజన్నపేట ఉపసర్పంచ్ ఉడుగుల యాదగిరి, భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డిపేట ప్రధాన కార్యదర్శిలు కృష్ణ హరి,నంది నరేష్,గణేష్,చందుపట్ల లక్ష్మారెడ్డి,రంజిత్ కిరణ్,రాజు,బాలకృష్ణ, తదితరులు, శివాజీ సేవాసమితి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

**నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



**వాస్తవం : లక్ష్మణ చందా**

లక్ష్మణ్ చంద మండలంలోని మునిపెల్లి గ్రామంలో శివాజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు.తర్వాత అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ శివాజీ సైనిక పరాక్రమం, పరిపాలనా నైపుణ్యాలు,న్యాయమైన మరియు సమానత్వ సమాజాన్ని ప్రోత్సహించే ప్రయత్నాలకు సాంస్కృతిక మరియు చారిత్రక వారసత్వాన్ని కీర్తించబడ్డాయి అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సరిత,రాధా రాథోడ్, ఆర్ ఐ నరేందర్ రెడ్డి,ఎంపీఓ నసరుద్దీన్,ముని పెల్లి సర్పంచ్ మేడిపల్లి సునీత గంగాధర్,ఉప సర్పంచ్ రంజిత్ రెడ్డి, అయిండ్ల భూపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ నూతి కాడి రాజారెడ్డి,వెంకటరెడ్డి,లక్ష్మణచంద మాజీ సర్పంచ్ ముత్యంరెడ్డి,బిజెపి మండల అధ్యక్షులు చిన్నయ్య,రావుల రామనాథ్, భూపతి రెడ్డి ,జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు ఒడిసెల అర్జున్, గురాల లింగారెడ్డి,అధికారులు మరియు స్థానిక నాయకులు ,కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

వాస్తవం : హుస్నాబాద్

సీఎం కప్ సెకండ్ ఎడిషన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు హుస్నాబాద్‌కు చెందిన కబడ్డీ క్రీడాకారులు ఎంపికైనట్లు ఎంఈఓ బండారి మనీలా తెలిపారు. ఈ నెల 12 నుండి 14 వరకు సిద్దిపేట జిల్లా డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో హుస్నాబాద్ పురుషుల కబడ్డీ జట్టు ఫైనల్ మ్యాచ్ లో విజయం సాధించి ఛాంపియన్ షిప్ కైవసం చేసుకొన్నది. జట్టు విజయం లో కీలక పాత్ర పోషించిన గూళ్ళ రణిల్, ఎం.డి గఫూర్, గూళ్ళ అభిలాష్, బైరి అఖిల్ ను జిల్లా జట్టు కు ఎంపిక చేసినట్లు, ఈ నెల 20 తేదీ నుండి 23 జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం హన్మకొండ లో నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ లో గొరవేణి రిశ్వంత్, గొరవేణి అశ్వంత్, సిహెచ్ మహేష్, యామ సిద్ధార్థ లు , ఈ నెల 20 తేదీ నుండి 24 వ తేదీ వరకు ఎడ్ల అఖిలేష్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్ హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం లో పాల్గొంటున్నట్లు మండల ఎస్ జి ఫ్ సెక్రటరీ పిడి ఆర్ శ్రీనివాస్ తెలియజేశారు.హుస్నాబాద్ మండలం నుండి వివిధ క్రీడల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు




ఎంపిక అయిన క్రీడాకారులను సీఎం కప్ హుస్నాబాద్ మెంబర్ కన్వీనర్ ఎంఇఓ బండారి మనీలా అభినందించారు. రాష్ట్ర స్థాయిలో రాణించి హుస్నాబాద్ మండలానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు.క్రీడాకారులు రాష్ట్ర పోటీలకు ఎంపిక అయినందుకు రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ గ్రంథాలయం చైర్మన్ లింగమూర్తి,మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి,వైస్ చైర్మన్ చిత్తారి పద్మ,వార్డ్ కౌన్సిలర్ శివ ప్రసాద్ హర్షం వెలిబుచ్చారు.ఈ కార్యక్రమంలో కబడ్డీ కోచ్ మడక కృష్ణ,క్లస్టర్ ఇంచార్జి రాజేశ్, సీనియర్ క్రీడాకారులు మల్లం సాయి కుమార్, పృథ్వీ పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన దళితుల శ్మశానాలు

ఈతవాగు ఇసుక పాయ(కాష్టాలదిబ్బ)

వాస్తవం : చర్ల

లింగాపురం గ్రామంలో దళితులు ఎవరైనా చనిపోతే వారిని పూడ్చడానికి కేటాయించిన ప్రభుత్వ భూమిని కొందరు స్వార్థపరులు కబ్జా చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కబ్జాదారులు మాకెవరు లేరు అడ్డం.. అన్నట్లు వారి వ్యవహారం తయారైందని స్థానిక వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లింగాపురం గ్రామంలోని పూర్వం ఈత వాగు దగ్గర, ఇసుక పాయ కాష్టాల దిబ్బలో గ్రామంలో ఎవరైనా చనిపోతే ఆ గ్రామంలోని దళితులకు స్మశాన వాటికలు ఉండేవి.అవి కబ్జాకు గురయ్యాయి,కబ్జాకు గురి కావడం వల్ల చనిపోయిన వాళ్ళని ఎక్కడి సమాధి చేయాలో కూడా అర్థం కావటం లేదు, సొంత భూమి కలిగిన వాళ్లు మాత్రం తమ భూమిలో సమాధి చేసుకుంటున్నారు, మరి లేని వారి పరిస్థితి ఏమిటి గ్రామం లో ఎవరైనా చనిపోతే గోదావరి ఇసుకలో పాతి పెట్టడం తప్ప వేరే మార్గం గత్యంతరం లేదు,అందుకని వాటిని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి



గ్రామస్తులు స్మశాన వాటికలు గురించి ఆలోచించవలసిందిగా గ్రామ పెద్దలను కోరుకుంటున్నారు, తరతరాలుగా లింగాపురం ప్రజలకు పెద్దలకు తెలిసిన విషయమే వీటిని గురించి ఆరా తియ్యగా ఈత వాగు దగ్గర భూమి ఉండాలి ఇసుకపాయ కాష్టాల దిబ్బలో కొంత స్థలం ఉండాలి అని గ్రామ పెద్దలు చెబుతున్నారు కొన్ని ప్రాంతాల్లో దళితులకు కేటాయించిన స్మశాన వాటికలను రెవిన్యూ శాఖ ఆధారాలతో తిరిగి స్వాధీనం చేసుకున్నారు, ఆక్రమించిన స్మశాన వాటికను తిరిగి స్వాధీన పరచుకొనుటకు,కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీకి ఘన సన్మానం



కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు అభినందనలు

వాస్తవం : ఉప్పల్

ఉప్పల్ మీడియా క్లబ్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు రామంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావును మీడియా క్లబ్ అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో, గురువారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ, సమాజంలో ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకం. ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజల గొంతుకగా నిలబడాల్సిన బాధ్యత మీడియాపై ఉంది. ఉప్పల్ మీడియా క్లబ్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ సభ్యులు సామాజిక బాధ్యతతో,ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలనిఆకాంక్షిస్తున్నాను.ప్రజల సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో మీడియా సహకారం చాలా అవసరం. ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి సంబంధించి మీడియా ప్రతినిధులు ఎల్లప్పుడూ నిర్మాణాత్మకంగా సహకరించాలని కోరుకుంటున్నాను. ఉప్పల్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ చేసే మంచి కార్యక్రమాలకు నా పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లకు విధులపట్ల
# అవగాహనా సదస్సు




వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మండలం పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడిఓ లాజర్ అధ్యక్షతన మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శుల మధ్య సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసారు.గ్రామ పంచాయతీ లో వారి యొక్క విధులు, బాధ్యతల గురించి వివరించి తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ భీమ్ సింగ్, ఎన్ఆర్ఈజిఎ సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్ట్‌కు హాజరుకాని
# వ్యక్తిని జైలుకు తరలింపు

వాస్తవం : తిరుమలగిరి




తిరుమలగిరి యస్. ఐ గుత్త వెంకట్ రెడ్డి తెలిపిన వివరా ల ప్రకారం.గత కొంత కాలంగా తుంగతుర్తి కోర్ట్‌లో ఉన్న కేసుకు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగు తున్న తొర్రూర్ కు చెందిన బైరబోయిన రా ము వయసు 45 సం లు గల వ్యక్తి మీద తుంగతుర్తి కోర్ట్ జడ్జి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసినారు. అట్టి వ్యక్తిని గురువారం నాడు పట్టు కొని కోర్టులో హా జరు పరిచ్చగా గౌరవ తుంగతుర్తి జడ్జి సూర్యాపేట సబ్ జైలుకు తరలించినట్టు తెలిపారు.

## ద్రోణ స్కూల్ విద్యార్థులు
## రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపిక



వాస్తవం : లక్ష్మణ చందా

లక్ష్మణ చందా గ్రామంలోని ద్రోణ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది.ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు సంగా అశ్విత,బండి రిషి మహబూబ్ నగర్‌లో జరిగే నెట్ బాలుకు;సయ్యద్ నౌమాన్ నిజామాబాద్‌లో జరిగే బాస్కెట్ బాలు మరియు పి లాస్య,ఎం నరేష్ మెదక్ లో జరిగే సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు ముఖేష్ తెలపడం జరిగింది. ఇట్టి పోటీలకు తమ స్కూలు విద్యార్థిని విద్యార్థులు ఎంపిక కావడం చాలా సంతోషం అని పాఠశాల కరస్పాండెంట్ సురేష్ రెడ్డి,ప్రధానోపాధ్యాయుడు గంగాధర్,వైస్ ప్రిన్సిపాల్ ముత్యం తెలపడం జరిగింది.




# వాస్తవానికి అధికారుల్లో కదలిక

## ప్రభుత్వ భూమిలో కడీల తొలగింపు

**వాస్తవం : మాడుగుల**

మండల పరిధిలోని ఇర్విన్ గ్రామంలో గత వారం రోజుల కిందట ప్రభుత్వ భూమి ఆక్రమించి కడిలు నాటారని స్థానిక మాడుగుల వాస్తవం రిపోర్టర్ కి సమాచారం అందడంతో "ఇర్విన్ లో ప్రభుత్వ భూమిపై రియాల్టర్ల కన్ను" అనే శీర్షికను వాస్తవం పత్రికలో ప్రచురించిన సంగతి తెల్సిందే. ఈ కథనంపై స్పందించిన రెవెన్యూ అధికారులు అది ప్రభుత్వనిదా ప్రైవేటుదా అని సర్వే చేసి నిర్ధారణ చేసుకొన్నారు. గురువారం సా యంత్రం ప్రభుత్వ భూమిలో అక్రమంగా పాతిన దాదాపు 20 కడీలను తొలగించారు. ప్రభుత్వ భూమి బఫర్ జోన్ ఉన్న వాగును ఎవరు ఆక్రమించినా తగిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



ఈ వార్త తెలుసుకున్న స్థానిక ప్రజలు మండల రిపోర్టర్లకు స్పందించిన రెవెన్యూ అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న నిఖార్సయిన జర్నలి జానికి కృతజ్ఞతలు తెలిపారు.



వాస్తవం

2026-02-11

https://www.vasthavam.com/

ప్రాంతీయం | వాస్తవం డెయిలీ.కామ్

ఇర్విన్‌లో ప్రభుత్వ భూమిపై రియలటర్ల కన్ను

ప్రైవేటు భూమి అమ్మేటందుకు రైతులకు నడిచే బాటను

నకిలీ పత్రాలు సృష్టించి వాగును కబ్జా చేసిన

రియల్ ఎస్టేట్ వ్యాపారులు

వాస్తవం : మాడుగుల

సొంత నిధులతో

# రోడ్ల పనులను పూర్తి

**చలసాని అరుణ్ ప్రసాద్**



**వాస్తవం : జుబ్లీహిల్స్**

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరంలోని రోడ్లు కొన్ని ప్రాంతాల లో అధ్వానంగా ఉంటున్న విషయం స్థానిక ప్రజలకు తెలిసిందే. రోడ్లు కుదించుకు పోవడం, గుంతలు ఏర్పడం సర్వసాధారణంగా మారిపోయిన విషయం తెలిసిందే అటువంటి సంఘటన జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళ రావు నగర్ డివిజన్ మధుర నగర్ మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్న రోడ్ గుంతలుగా ఏర్పడడంతో సోషల్ వర్కర్, మనసున్న మనిషి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చలసాని అరుణ్ ప్రసాద్ తన సొంత నిధులతో ప్యాచ్ వర్క్ పూర్తి చేపించారు. ఈ సందర్భంగా అరుణ్ ప్రసాద్ మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ కు ఈ విషయం తెలిపి వారి సూచనతో ప్రజలకు ఇబ్బంది కలగ కుండా తన( అరుణ్ ప్రసాద్) సొంత నిధులతో రోడ్ల ప్యాచ్ వర్క్ ను పూర్తి చేపించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణ్ ప్రసాద్‌తో పాటు స్థానికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో దూషణలు

**కాంగ్రెస్ నాయకుడిపై బీఆర్ఎస్ ఫిర్యాదు**
**జైపూర్ పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రం**
**సమర్పించిన మండల నేతలు**

**జైపూర్ : వాస్తవం**



జైపూర్ మండల కేంద్రంలో రాజకీయ వాతావరణం ఉద్రిక్తంగా మారింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ స్థానిక నాయకుడు బీఆర్ఎస్ పార్టీపై, ఆ పార్టీకి చెందిన నేతలపై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బలమూరి అరవిందరావుతోపాటు నాయకులు కలిసి పోలీసులను ఆశ్రయించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.బుధవారం రోజున మండలానికి చెందిన బీఆర్ఎస్ ప్రముఖులు, కార్యకర్తలు కలిసి జైపూర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో పోస్టులు పెడుతూ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన నేతలు, రాజకీయంగా విమర్శలు చేయడం సహజమేనని, కానీ వ్యక్తిగతంగా అవమానించడం, అసభ్య పదజాలం వాడటం సమాజంలో చెడు సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. ఇటువంటి వ్యాఖ్యలు ప్రజల మధ్య విభేదాలు రెచ్చగొట్టే అవకాశముందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు, సోషల్ మీడియాలో చేసిన పోస్టులపై విచారణ జరిపి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# ఉచిత పథకాలెందుకు?



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** దేశంలో రాజకీయ పార్టీలు అందిస్తున్న ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రస్థాయిలో స్పందించింది. తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ఉచిత పథకాల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని కోర్టు హెచ్చరించింది. తమిళనాడులో ఉచిత విద్యుత్ సరఫరా, ఆర్థిక స్థితిగతులపై విచారణ చేపట్టిన కోర్టు, విద్యుత్ పంపిణీ సంస్థకు నిధులు ఎక్కడి నుండి వస్తున్నాయో వివరించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది.సంపన్నులకు ఉచితాలెందుకు?: పేదలకు విద్య, కనీస అవసరాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని కోర్టు అంగీకరించింది. అయితే, పెద్ద పెద్ద భూస్వాములకు కూడా ఉచిత విద్యుత్ అందించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. 'సౌకర్యం కావాలనుకున్నప్పుడు డబ్బులు చెల్లించాలి కదా! పెద్ద భూస్వాములు ఉచితం అని అనవసరంగా లైట్లు, మెషీన్లు వాడుతున్నారు' అని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు.ఎన్నికలకు ముందే ఉచిత పథకాలను ప్రకటించే సంస్కృతిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు, సామాజికవేత్తలు తమ సిద్ధాంతాలను పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని హితవు పలికింది. ప్రభుత్వం ఇచ్చే ఉచితాల వెనుక ఉన్నది ప్రజల కష్టార్జితమైన పన్నుల సొమ్ము అని కోర్టు గుర్తు చేసింది. రాష్ట్రాలు అప్పుల్లో ఉన్నప్పటికీ ఉచిత పథకాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది. రాష్ట్రాలు వసూలు చేసే ఆదాయంలో కనీసం 25 శాతాన్ని రాష్ట్ర అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఎందుకు ఉపయోగించ కూడదని ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది.అంతేకాదు, 'ఉచితాలు ఎన్నాళ్లు కొనసాగుతాయి?' అన్న సుప్రీంకోర్టు ప్రశ్న ఇప్పుడు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సవాలుగా మారింది. సంక్షేమం పేరుతో ఆర్థిక క్రమశిక్షణను విస్మరిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని అత్యున్నత న్యాయస్థానం పరోక్షంగా హెచ్చరించింది.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశభక్తి యువతకు ఆదర్శం

**బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి**

**వాస్తవం : రామగుండం రూరల్:**



రామగుండం మండలంలో శ్చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శివాజీ యూత్, శివాజీ యువత ఆధ్వర్యంలో రామగుండంలో మాజీ జెడ్పిటిసి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భారతీయ జనతా పార్టీ రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి హాజరై బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కోట్లాది భారతీయులకు స్ఫూర్తిదాయకుడైన ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. మరాఠా యోధుడు, భరతమాత కన్న ముద్దుబిడ్డ అయిన శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆ పోరాట వీరుడికి ఘన నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. అనంతరంర్యాలీ రామగుండం రామాలయం నుండి ప్రారంభమై ఎన్ టి పి సి ప్రాంతం, లక్ష్మీనగర్ చౌరస్తా మీదుగా జిఎం కాలనీ వద్ద గల ఛత్రపతి శివాజీ విగ్రహం వరకు ఉత్సాహభరితంగా సాగింది. అనంతరం నాయకులు, యువత విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కందుల సంధ్యారాణి యువతకు శివాజీ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సాయి చిన్ను,సాయి గౌడ్, లక్కీ,బబ్లూ ,కార్తీక్, రిషి, ఆకాష్,రోహిత్సాయి, చరణ్,సన్నీ,వికాస్,గని,బాబు, విభూ, హర్ష, లడ్డు, రోహిత్, ఆకాష్, చింటూ, నందకిషోర్,విన్నీ,కార్తీక్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ మనల్ని శాసించొద్దు
# మనమే ఏఐని శాసించాలి

ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలి

మానవ అభివృద్ధిలో ఏఐది కీలక భూమిక

కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి

ప్రధాని నరేంద్ర మోదీ

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునః సమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో గురువారం ప్రధాని ప్రసంగించారు.**



**న్యూఢిల్లీ:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునః సమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూ మిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు. కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేధకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేధను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అసలు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్‌మార్క్‌లు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు. కృత్రిమ మేధ మనలను శాసించకూడదని, మనమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేధ వినియోగంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

### ఐదుగురు మావోయిస్టులు మృతి

ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో గురువారం ఉదయం నుంచి భద్రతాబలగాలకు, మావోయిస్టులకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు తెలిసింది. భద్రతాబలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. మృతుల వివరాలను అధికారవర్గాలు వెల్లడించాల్సి ఉంది. 'నక్సల్స్ మిషన్–2026' లో భాగంగా సీఆర్పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు 'కేజీహెచ్–2' (కర్రె గుట్టలు హిల్స్–2) ను రెండు రోజుల క్రితం ప్రారంభించాయి. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి దేవ్‌జీ, జూనియర్ క్యా డర్‌కు చెందిన బెటాలియన్ ఇన్ ఛార్జి కేసా సోధి కోసం రెండు వేల మందితో కూడిన బలగాలు వేటను ప్రారంభించాయి. కాగా 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని నిర్మూలించాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం 2024లో మావోయిస్టుల కోసం భారీ ఆపరేషన్‌లను చేపట్టింది. సీఆర్పీఎఫ్, కోబ్రా, డీఆర్జీ, సీఏఎఫ్ సంయుక్త బలగాలు గత ఏడాది ఏప్రిల్ నెలలో 21 రోజులపాటు కర్రెగుట్టల్లో నిర్వహించిన భారీ ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులు మృతిచెందారు. అయితే అక్కడినుంచి మావోయిస్టు పార్టీ సీనియర్ క్యాడర్ తప్పించుకుంది. ప్రస్తుతం కర్రెగుట్టల్లోని తడపల,



పాముసూరు, మురుమూరు, డోలీ వంటి ప్రాంతాల్లో ఎఫ్‌ఓబీ (ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్)లను ఏర్పాటు చేసి సీఆర్పీఎఫ్ బలగాలు నిత్యం ఆపరేషన్ చేపడుతున్నాయి. తాజాగా చేపట్టిన 'కేజీహెచ్–2' సైతం అత్యంత వ్యూహాత్మక ఆపరేషన్‌గా భావిస్తున్నారు.

### మే నెల మొదటి వారంలో
# కవిత కొత్త పార్టీ ప్రకటన

**హైదరాబాద్, ఫిబ్రవరి 19:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే పదం తప్పనిసరిగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన మొదటి ఛాయిస్ సిద్దిపేట అని, రెండో ఛాయిస్ బోధన్ అని పేర్కొన్నారుభవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ఉండదని, ప్రధాన ప్రతిపక్షంగా తామే అవుతామని కవిత ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తామే వస్తామని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలోనే వెళ్తోందని, కొత్త తరహా రాజకీయం చేయడం లేదని విమర్శించారు. తన పార్టీ వ్యక్తుల మీద కాకుండా వ్యవస్థల మీద నడవాలన్నారు. ప్రాంతీయ పార్టీలు లీడర్ సెంట్రిక్‌గా ఉంటాయని.. కానీ వ్యవస్థ నిర్మాణం జరగాలని,సైద్ధాంతిక పునాది ఉండాలని అన్నారు. మహిళలను అవమానించవద్దన్నారు కవిత.వైఎస్ షర్మిలా రెడ్డి నేడు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారని.. కానీ, షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ప్రజలకు నచ్చలేదని తెలిపారు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా అని ప్రశ్నించారు. 'నా లైన్‌లో నేను వెళ్తున్నా.. నా ప్రయత్నం నాది' అని అన్నారు. తెలంగాణ వాదమే తమ పార్టీ మొదటి లైన్ అని తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చినవారు కేంద్ర మంత్రులు అయ్యారని చెప్పుకొచ్చారు. కొత్త తరానికి తాను పెట్టబోయే పార్టీలో అవకాశాలు ఉంటాయని కవిత పేర్కొన్నారు.

# రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

**అక్రమ కేసులు పెడుతున్న పోలీసు అధికారులను వదిలి పెట్టబోం : హరీష్‌రావు**



**ఆదిలాబాద్ :** ప్రజలిచ్చిన తీర్పును గౌరవించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతుందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ అడుగులకు మడుగులు ఒత్తుతున్న పోలీసుల అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, వదిలి పెట్టబోమని హెచ్చరించారు.ఆదిలాబాద్ జైలులో ఉన్న మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను గురువారం పరామర్శించారు. అనంతరం జైలు బయట హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపల్‌లో 22 స్థానాలకు గాను 14 స్థానాలను బీఆర్ఎస్ గెలిస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును అంగీకరించకుండా, చైర్మన్ ఎన్నిక రోజు కావాలనే పోలీసు బందోబస్తు లేకుండా చేసి, చైర్మన్ ఎన్నిక జరగకుండా వాయిదా పడేలా చేశారని ఆరోపించారు.అధికారులు, పోలీసుల సమక్షంలో, మంత్రి వివేక్ చూస్తుండగానే దళిత, గిరిజన, మహిళా కౌన్సిలర్లపై దౌర్జన్యంగా, అసభ్యంగా ప్రవర్తించారని విమర్శించారు. బాల్క సుమన్, కోవ లక్ష్మిలను లోపలికి పంపించకుండా కేవలం కాంగ్రెస్ మంత్రిని ఎలా పంపిస్తారని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులపై దాడి చేశారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులేదాడులు చేశారంటూ పోలీసులు అక్రమ కేసులు నమోదు చేసి బాల్క సుమన్‌ను అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాతన్‌పల్లి, జనగామ, ఇబ్రహీంపట్నం, ఆమనగల్‌లో బీఆర్ఎస్ నాయకులను, కౌన్సిలర్లను పోలీసు బలగాలతో భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. జనగామలో ఓటింగ్ కోసం బీఆర్ఎస్ కౌన్సిలర్ చేతి పైకెత్తితే, వెనుక నుంచి కాంగ్రెస్ కౌన్సిలర్లు చేతులు పట్టి లాగి బెదిరించే ప్రయత్నం చేశారని, అందులో దళిత మహిళ చేయి పట్టుకొని అసభ్యంగా ప్రవర్తించడం దుర్మార్గమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మెజారిటీ ఉన్నా గాని తాము అరాచకానికి పాల్పడలేదని వెల్లడించారు. బాల్క సుమన్‌ను వెంటనే విడుదల చేయాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

# ఛత్రపతి జయంతి వేడుకలలో పాల్గొన్న ఈటల రాజేందర్




వాస్తవం : కుత్బుల్లాపూర్ టౌన్

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గురువారం కొంపల్లి పరిధిలోని పోచమ్మ గడ్డ ఛత్రపతి శివాజీ మహారాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు.కొంపల్లి, దూలపల్లి పరిధిలోని జయదర్శిని ఎంక్లేవ్, అయ్యప్ప కాలనీ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన హిందూ సామ్రాట్ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సతీష్ సాగర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి, కౌన్సిల్ సభ్యులు జనార్ధన్ రెడ్డి,కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కోకన్వీనర్ శివాజీ రాజు, ఓబీసీ ఉపాధ్యక్షులు అశోక్,కొంపల్లి పట్టణ నాయకులు నరసింహ,దుర్గా,మహేందర్,శ్రీకాంత్,కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు శివ,ప్రకాష్,అశోక్,కొండల్ రావు,మహేందర్ రెడ్డి,సంజీవ రెడ్డి,జి.సి.రెడ్డి,రమేష్,ప్రభాకర్ రెడ్డి,కృష్ణ రెడ్డి,రాంబాబు,కృష్ణ,కాటం రెడ్డి,శ్రీనివాస్ రావు, జి.వి.మూర్తి,లక్ష్మణ్ రావు,సతీష్,సిద్దిరాం రెడ్డి,రవి కుమార్,ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.ఘనంగా ఛత్రపతి జయంతి వేడుకలుఈ రోజు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాయత్రి నగర్, రాఘవేంద్ర కాలనీ, అయోధ్య నగర్,న్యూ ఎల్‌బీ నగర్,శ్రీరామ్ నగర్,సూరారం కాలనీ తదితర ప్రాంతాల్లో శివాజీ మహారాజ్ విగ్రహాలకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నల్ల జై శంకర్ గౌడ్,పులి బలరాం పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యం,స్వాభిమానము,ధర్మ పరిరక్షణకు ప్రతీక.ఆయన చూపిన మార్గం ప్రతి హిందువుకు స్ఫూర్తిదాయకం.ఈ రోజున మనమందరం శివాజీ మహారాజ్ ఆదర్శాలను అనుసరించి,మన సంస్కృతి, సంప్రదాయాలు,ధర్మాన్ని కాపాడుకోవడానికి ఐక్యంగా నిలువాలన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన

# డిఎంహెచ్ఓ వెంకటరమణ





శంకరపట్నం : వాస్తవం

కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, పి ఓ డిటిటి డాక్టర్ ఉమాశ్రీ సందర్శించారు.ఈ సందర్శనలో హాజరు రిజిస్టర్,అవుట్ పేషెంట్ రిజిస్టరు,ఎన్ సి డి రిజిస్టర్, ఫార్మసీ స్టోర్స్ ,పిల్లల వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే ఐఎల్ఆర్ ను దాని రోజువారి టెంపరేచర్ రికార్డుల నమోదును పరిశీలించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవుట్ పేషంట్లను పలకరిస్తూ వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ పీహెచ్సీ డెలివరీ లను ఇంప్రూవ్ చేయాలన్నారు. 13 సం,,ల వయస్సు పైబడిన వారందరికీ ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో స్క్రీనింగ్ చేసిన అందరిని రీస్క్రీనింగ్ చేస్తూ ఫాలోఅప్ చేయాలన్నారు.ప్రసూతి గది పరిశుభ్రతలను పరిశీలించి అందులో ఉండాల్సిన ప్రోటోకాల్ చార్టులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రావణి, డాక్టర్ సంధ్యారాణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

# భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం నక్ష కార్యక్రమం



## మున్సిపల్ కమిషనర్ టీ.మల్లికార్జున్ గౌడ్

వాస్తవం : హుస్నాబాద్

వివాదాలను తగ్గించడానికి, పట్టణ ప్రణాళికను మెరుగుపరచడానికి నక్ష కార్యక్రమం దోహదపడుతుందని మున్సిపల్ కమిషనర్ టీ. మల్లికార్జున గౌడ్ అన్నారు. గురువారం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ... ల్యాండ్ రిసోర్సెస్ డిపార్ట్మెంట్ ప్రారంభించిన నక్ష కార్యక్రమంలో ప్రాజెక్టు, డ్రోన్ లు, అధునాతన వైమానిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి 27 రాష్ట్రాలు మరియు 3 కేంద్రపాలిత ప్రాంతాలలోని 157 అర్బన్ లోకల్ బాడీస్ (యు ఎల్ బి)లలో భూమి రికార్డులను ఆధునీకరించడానికి రూపొందించబడిన కార్యక్రమమే నక్ష అని తెలిపారు.భూవివాదాలను, ఆస్తి వివాదాలను తగ్గించి భూమి సరిహద్దులు స్పష్టంగా తెలుసుకోవడానికి ఉపకరిస్తుందని పేర్కొన్నారు. దీంతో భూముల యొక్క విలువ పెరిగే అవకాశం ఉంటుందని, రుణాలు కూడా సులభంగా పొందడానికి ఆస్కారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి,వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ,కౌన్సిలర్లు, జిల్లా సర్వేయర్ సుదర్శన్, డిప్యూటీ సర్వేయర్ బాలయ్య, మండల సర్వేయర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# ధీరత్వానికి మారుపేరు శివాజీ మహారాజ్



వాస్తవం : రాజేంద్రనగర్

ధైర్యానికి ధీరత్వానికి మారుపేరైన ఛత్రపతి శివాజీ మహారాజ్ నవతరానికి స్ఫూర్తి అని బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జి, మైలార్దేవపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు హిందూ బంధువులందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన అద్వితీయమైన యుద్ధ నైపుణ్యం,యుద్ధ తంత్రాలు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. హిందూ ధర్మాన్ని ప్రపంచ దేశాలకు చాటిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ యూత్ కమిటీ సభ్యులు,డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్,రావుల భాస్కర్,దయానంద్,సతీష్, నర్సిరెడ్డి,శంకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, సూర్యకాంత్, విజయ్,కిషన్ స్థానికులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక వైభవంతో చిన్నారుల నృత్యాలు



వాస్తవం : రాజేంద్రనగర్

బ్రహ్మోత్సవాలలో భక్తి భావంతో సాంస్కృతిక వైభవంతో చిన్నారులు చేసిన నృత్యాలు అందరిని అలరించాయి.రాజేంద్రనగర్ మైలార్దేవ్ పల్లి కి చెందిన తాండవ డాన్స్ అకాడమీ విద్యార్థులు, ఆసిఫ్ నగర్ దత్తాత్రేయ నగర్ కాలనీకి చెందిన విద్యార్థులు జూబ్లీహిల్స్ టీటీడీ దేవస్థానం లో జరిగిన బ్రహ్మోత్సవాలలో చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.స్వామి వారి వేషధారణతో చేసిన నృత్య ప్రదర్శన మంత్రముగ్ధుల్ని చేసిందని భక్తులు చిన్నారులకు అభినందనలు తెలిపారు. సంప్రదాయబద్ధమైన భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా భరతనాట్యం, జానపద నృత్యాలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని డాన్స్ మాస్టర్ కృష్ణవేణి వెంకట్ తెలిపారు.

# గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం



వాస్తవం: వేములవాడ

వేములవాడ అర్బన్ మండలం ఆరెపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నూతన గ్రామపంచాయతీ భవనాన్ని గురువారం ప్రారంభించారు. అనంతరం ఛత్రపతి శివాజీ మహారాజ్ గ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.గ్రామ పంచాయతీ పాలకవర్గం సమిష్టిగా అభివృద్ధి పై దృష్టి సారించాలని ఆది శ్రీనివాస్ సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం,గ్రామస్తులుపాల్గొన్నారు.